నేడు ఘట్‌కేసర్‌లో మంత్రి మల్లారెడ్డి ప్రచారం

ఘట్‌కేసర్,నవంబర్4: ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో ఈనెల 5న మంత్రి చామకూర మల్లారెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని చైర్ పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ తెలిపారు. ఘట్‌కేసర్‌లోని గురు కుల్ ఎదురుగా ఉన్న కరీంగూడ చౌరస్తా వద్ద నుంచి దాదాపు 5వేల మందితో రోడ్‌షో ఉంటుందని అన్నారు.బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు,నాయకులు,కార్యకర్తలు పాల్గొంటారని అన్నారు.ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మల్లారెడ్డికి మద్దతు తెలుపాలని ఆమె కోరారు.

బోడుప్పల్‌ల్లో నేడు భారీ బైక్ ర్యాలీ

బోడుప్పల్, నవంబర్4: బోడుప్పల్‌లో ఆదివారం భారీబైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్మికమంత్రి, మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డి మేయర్ సామల బుచ్చిరెడ్డితో కలిసి హాజరుకానున్నట్లు ఆయన వెల్లడించారు. ఉదయం 10గంటలకు అంబేద్కర్ చౌరస్తానుంచి జాతీయ రహదారిమీదుగా చెంగిచర్ల జగదాంబ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. యువకులు, స్థానిక కార్పొరేటర్లు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రెండో రోజు రెండు నామినేషన్లు

కీసర, నవంబర్ 4: శాసనసభ ఎన్నికల్లో భాగంగా రెండో రోజు శనివారం రెండు నామినేషన్లు దాఖలైనట్లు కీసర ఆర్డీవో రాజేశ్‌కుమార్ తెలిపారు. ప్రవీన్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్ దాఖలు పత్రాలను ఆర్డీవో రాజేశ్‌కుమార్‌కు అందజేశారు. ఇప్పటి వరకు మొత్తం 4 నామినేషన్లు దాఖలైనట్లు ఆయన తెలిపారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకలు

కీసరలో బొడ్రాయి ప్రతిష్ఠాపన చేసిన దృశ్యం

కీసర, నవంబర్ 4: కీసరలో బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకలు వేద పండితుల మంత్రోచ్చరణ మధ్య ఘనంగా జరుగుతున్నాయి. శనివారం ఉదయం బొడ్రాయి పునఃవిగ్రహ ప్రతిష్ఠామహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు. అనంతరం యాగశాల్లో పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాధురి వెంకటేశ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నారాయణశర్మ, ఉప సర్పంచ్ లక్ష్మణ్‌శర్మ, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, వారుడ్డ సభ్యులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

నేడు బోనాలు

బొడ్రాయి మహోత్సవంలో భాగంగా చివరి రోజు ఆదివారం ఉదయం గ్రామ దేవతలకు కీసర ప్రజలంతా బోనాల కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని వేదపండితులు సాయికిరణ్‌శర్మ తెలిపారు. బోనాలు ఊరేగింపుగా తీసుకొచ్చేటప్పుడు బొడ్రాయి అమ్మవారి దగ్గరికి తీసుకొచ్చి ఇక్కడ నీరు పోసిన తరువాత పోచమ్మ, బంగారు మైసమ్మ అమ్మవార్లకు బోనాలను సమర్పించాలని సూచించారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

మేడ్చల్ రూరల్, నవంబర్ 4: మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం తండా, ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపై ఉండి ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించి, పార్టీ విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రాజబొల్లారం తండా సర్పంచ్ మాంగ్యా నాయక్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు విజయనందరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ఉప సర్పంచ్ నరేష్, కో ఆప్షన్ సభ్యుడు రవి నాయక్, నాయకులు,బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం తండాలో
బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన నాయకులు

మేడ్చల్ పట్టణంలోఓ దుకాణంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పీర్జాదిగూడ 2వ డివిజన్‌లో మ్యానిఫెస్టోను ఇంటింటికి అందజేస్తున్న కార్పొరేటర్ సుభాష్ నాయక్

విద్యార్థులు పర్యావరణంపై అవగాహన కలిగి ఉండాలి

ఈవెంట్‌ను ప్రారంభిస్తున్న ఎక్స్‌లెన్సియా గ్రూప్ ఆఫ్ కాలేజీస్ డైరెక్టర్ మురికి వెంకట్

శామీర్‌పేట,నవంబర్4 : విద్యార్థి దశ నుంచే బాధ్యతాయుతమైన నాయకులుగా తీర్చిదిద్దాలని, పర్యావరణం, దేశం పట్ల జవాబుదారీతనం వహించేలా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎక్స్‌లెన్సియా గ్రూప్ ఆఫ్ కాలేజీస్ నమ్ముతుందని ఎక్స్‌లెన్సియా గ్రూప్ ఆఫ్ కాలేజీస్ డైరెక్టర్ మురికి వెంకట్ అభిప్రాయపడ్డారు. తూంకుంట మున్సిపాలిటీ ఉప్పర్‌పల్లి లోని ఎక్స్‌లెన్సియా గ్రూప్ ఆఫ్ కాలేజీస్‌లో ఈఎంయూఎన్-2023 రెండు రోజుల కార్యక్రమాన్ని శనివారం గ్రేడ్ 11 సీబీఎస్‌ఈ సెక్రటరీ జనరల్ మాస్టర్ ఆధర్వ్ ఫిరోజ్ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచి దేశం పట్ల జవాబుదారీతనం, పర్యావరణంపై అవగాహన కలిగి ఉండడడంతో పాటు బాధ్యతాయుతమైన నాయకులుగా ఎదగాలని గ్రూప్ ఆఫ్ కాలేజీస్ భావిస్తుందన్నారు. అందులో భాగంగా ఈఎంయూఎన్-2023ను ప్రారంభించగా వివిధ ప్రాంతాల నుంచి 450 మంది ప్రతినిధులు పాల్గొన్నట్లు వివరించారు. ప్రపంచ సమస్యలపై చర్చలు, ఏకోసిస్టమ్ పునరుద్ధరణ ప్రధాన నినాదంగా సరైన ఇతివృత్తంతో ఈ ఈవెంట్ జూనియర్ కళాశాల విభాగంలో నిర్వహించే ఒక రకమైన కార్యక్రమం అన్నారు. యూఎన్‌హెచ్‌ఆర్‌సీ, యూఎన్‌డీపీ, యూఎన్‌ఈఏ, ఎఫ్‌ఏవో, యూఎన్‌సీఎస్‌డబ్ల్యు, లోక్‌సబ్, టీఎల్‌ఏ, ఐపీ, ఇండియన్ వార్, క్యాబినెట్, జీ-20 అనే 10 కమిటీలు ఈ ఎంయూఎన్‌లో ఏర్పాటు చేయగా అనుభవజ్ఞులైన, ఉద్వేగభరితమైన వారి అధ్యక్షతన చర్చలు, తీర్మానాలు ఉంటాయన్నారు. ఇలాంటి ఈవెంట్‌లతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న శరణార్థులకు సహాయం చేయడం, పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణపై యూఎన్ దశాబ్దంతో వారి సహకారం అందించడం కోసం యూఎన్‌హెచ్‌ఆర్‌సీ నుంచి ఈ ఈఎంయూఎన్ అధికారిక ధృవీకరణను కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేంబ్రిడ్జ్ అసెస్‌మెంట్ ఇంటర్నేషనల్ ఎడ్యూకేషనల్‌లో దక్షిణాసియా రీజనల్ డైరెక్టర్ మహేష్, యూఎన్‌డీపీలో యూత్ సోషల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్‌లో యూత్ ఎంగేజ్‌మెంట్ ఆసిస్టెంట్ మోలీశర్మ, స్వాతి సక్సేనా, ప్రధానోపాధ్యాయులు,సీవోవోలు,సెంటర్ హెడ్‌లుపాల్గొన్నారు.



హాజరైన ప్రతినిధులు.

హనుమాన్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

భూమి పూజ చేస్తున్న
కౌన్సిలర్లు సబితాఆంజనేయులుగౌడ్, అనంత్ రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 4: నాగారం మున్సిపాలిటీ 7వ వార్డు శిల్పానగర్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న శ్రీ హనుమాన్ ఆలయ నిర్మాణానికి శనివారం కౌన్సిలర్లు సబితాఆంజనేయులు గౌడ్, అనంత్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. శ్రీ హనుమాన్ ఆలయంతో పాటు మరిన్ని ఆలయాలను నిర్మిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు, అంజన్నపాల్గొన్నారు.

పేదలకు ఉచితవైద్యం అందించడమే లక్ష్యం

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 4: పేదలకు ఉచిత వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా నీలిమా దవాఖాన కృషి చేస్తున్నట్లు దవాఖానా సీఈవో డాక్టర్ నీలిమా తెలిపారు. మండల పరిధి వెంకటాపూర్ లోని అనురాగ్ యూనివర్శిటీ నీలిమా దవాఖానలో మా ఫౌండేషన్‌లోని అనాథలకు శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

అనాథలకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 4: నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మల్కాజిగిరి డీసీపీ జానకీ పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ రాజీవ్‌గృహకల్ప కాలనీలో కీసర పోలీసుల ఆధ్వర్యంలో పారామిలిటరీ సిబ్బందితో కలిసి శనివారం కవాతు నిర్వహించారు.

కార్యక్రమంలో కుషాయిగూడ ఎసీపీ రవీందర్, సీఐ వెంకటయ్య, ఎస్ ఐలు, ఎఎస్ఐలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గృహకల్ప కాలనీలో పోలీసుల కవాతులో
పాల్గొన్న డీసీపీ జానకి, ఎసీపీ రవీందర్, సీఐ వెంకటయ్య,సిబ్బంది